

లక్ష్మీ చిత్ర వారి
సత్యానికి సంకెళ్ళు
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
కె. యస్. ప్రకాశరావు
నిర్మాతలు
కె. రామకృష్ణారావు
సంగీతం

-: కథా సంగ్రహం :-

'ఈ లోకంలో మనిషికి మనిషే తోడు
భూలోకంలో మనకందరికీ ఒకటే నీడు'

అన్నది సత్యం.

అతడు నవ్వేవాళ్ళనుచూసి ఏడవడు_ఏడ్చేవాళ్ళనుచూసి నవ్వడు. అతనికి కావలసింది ప్రశాంతమైన జీవితం. సుఖవంతమైన జీవనం. అది ఎంతవెదికినా దొరకనిది.

లక్ష్మి ఒక చలాకీ పిల్ల

'నీకూ నీవారులేరు_నాకూ నావారులేరు
నీకు నేనె నాకు నీవై ఉందామా ? ఉందామా ?'

అంటూ లక్ష్మి బోలికెళ్లాడు సత్యం ఒకరోజున. పెద్ద తగూ లేపింది లక్ష్మి.

'నీకూ నీవారులేరు_నాకూ నావారులేరు
ఆకలాగా నాకు దొరికావు_నా ఆశలన్నీ నిజంచేశావు'

అన్నది లక్ష్మి సత్యంతో ఇంకోరోజున. ఆరోజునుంచి వాళ్ళిద్దరి జీవితాలు పెనవేసుకున్నాయి. ఇద్దరూ ఒకరికొకరు ఆసరా. ఇద్దరికీ ఊరిచివర పాకలు ఆశ్రయం.

పాకల్లో రకరకాల మనుష్యులు. రకరకాల గుణాలు_ బ్రతికిచెడ్డవాళ్ళు, బ్రతకలేనివాళ్ళు, పనిచేసేవాళ్ళు, పనిచెయ్యని వాళ్ళు, రౌడీలు, దొంగలు, త్రాగుబోతులు.... అందరూ పేదలే_ అయినా ఎవరిదారి వారిదే. అక్కడ ప్రవేశించాడు సత్యం.... అందర్నీ ఒకటి కమ్మన్నాడు.

చిదంబరం ఆ పట్నంలోకెల్లా పెద్దమనిషి. డబ్బుకు డబ్బు పదవికి పదవి. ఆయన కొడుకు ప్రసాదు తాగుబోతు_వ్యభిచారి. అయినా పెద్దమనిషే_ వహీదా అనే గానాబజానా అమ్మాయిని ప్రేమించాడు. వహీదా తనతోతప్ప వచ్చినవాళ్ళందరితో

'లేనిదాన్ని నేను-లేదనేది లేనిదాన్ని నాదనేది లేనిదాన్ని' అంటూ సరసాలాడటం ప్రసాదుకు ఇష్టంలేదు. దానికి బుద్ధి చెప్పాలని దాని పర్సు ఎత్తుకుపోయాడు.

'పెద్దమనిషి చేస్తే అది రంగేళీ శృంగారం
పేదవాడు చేస్తే అది కంగాళీ వ్యభిచారం'

అన్నాడు సత్యం. ప్రసాదుకి నచ్చాడు. ఆ పర్సుతోపాటు యింక చాలా బహుమతులు ముట్టజెప్పాడు సత్యానికి.

"దొంగ దొంగ" అని పట్టించాడు తండ్రి చిదంబరం సత్యాన్ని.

'లేనివాడు చేస్తే అది దొంగతనం
ఉన్నవాడు చేస్తే అది దేశభక్తి పరిశ్రమ'

సత్యానికి గుండె పెద్దది. ఎదురు తిరిగాడు. పెద్దల కుళ్లు పబ్లిక్ కోర్టులో కడుగుతానన్నాడు.

సత్యం అన్నంతపని చేస్తాడు. పెద్దలు పరువుపోయిందని భయపడ్డారు. వెంటనే ఆఖరి ఆయుధం విసిరారు,

లక్ష్మికి ఆశచూపించారు. చేసిన నేరం ఒప్పుకుంటే కొద్దిపాటు జరిమానాతో తప్పుకోవచ్చునన్నారు,

చేయని నేరం? అదయినా చేశానంటే సరి అన్నాడు. ఆ జరిమానాకూడా తామే కడతామన్నారు.

ఆ దెబ్బతో సత్యం నోటికి తాళం, చేతులకు సంకెళ్లు పడ్డాయి. కాని వెంటనే లక్ష్మి నోరుతెరిచింది. పెద్దల నోళ్లు మూయించింది. పాకల్లో పేదలందరికి ఒక సందేశం యిచ్చింది-

'అంతా ఒకటై పోరాడాలి-అన్యాయాలను హతమార్చాలి
సత్యానికి సంకెళ్ళా' ప్రజాశక్తి గెలిచింది.

అందరూ ఒకటి గావాలన్న సత్యం కోరిక తీరింది.

* పాటలు *

రచన : పాట 1 పాడినవారు :

ఆచార్య ఆత్రేయ, శ్రీశ్రీ బాలసుబ్రహ్మణ్యం, వాణిశ్రీ

ఈ లోకంలో మనిషికి మనిషే తోడు
భూలోకంలో మనకందరికీ ఒకటే వీడు
నవ్వేవాళ్ళను జూసి ఏడవరాదు
ఏడ్చేవాళ్ళను చూసి నవ్వగరాదు
కాటికెళ్ళితే అందరు ఒకటే అనుకోబోకూ
అడకాడా తేడాలున్నాయి కాలేవరకు
చీకటిపడితే లోకం మొత్తం నిదురపోతుంది
చిరుగు గుడిసెలో ఆకలిమాత్రం చిందులు వేస్తుంది
పనిదొరకని పేదవాణ్ణి సోమరిపోతంటారు
పనిచెయ్యని గొప్పవాణ్ణి పల్లకిలో మోస్తారు
అరిగించుకునేవాడికి అన్నంలేదు
అరగనివాళ్ళకిమాత్రం అన్నీ ఉన్నాయీ
పెద్దమనిషి చేస్తే అది రంగేళీ శృంగారం
పేదవాడు చేస్తే అది రంగేళీ వ్యభిచారం
లేనివాడు చేస్తే అది దొంగతనం కిందజమ
ఉన్నవాడు చేస్తే అది దేశభక్తి పరిశ్రమ
అబద్దానికి నోరు పెద్దది అరుస్తూ ఉంటుంది
సత్యానికి గుండె గట్టిది చావదూ ఎన్నటికి
నిప్పు గొప్పలుపోయి నీళ్ళనే కాస్తుంది
ఆ నీళ్ళే పొంగి పొంగి నిప్పు నార్పేస్తుంది

రచన : పాట 2 పాడినవారు :

ఆచార్య ఆత్రేయ బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : నీకూ నీవారులేరు – నాకూ నావారులేరు – ఏమంటావ్ ?
నీకు నేను – నాకు నువ్వే ఉందామా– ఉందామా

చరణం : సుక్కల్లా సీరగట్టి – సక్కగా కొప్పుపెట్టి
టిక్కుటిక్కు టిక్కుటక్కని నడిసెల్తున్నావే
పక్కసూపు సూడనంటావ్ – పలకనైనా పలకనంటావ్
సెప్పిపోవే చిన్నదానా – ఎక్కడుంటావ్–నువ్వెక్కడుంటావ్

చరణం : ఒళ్లేనా వాడలేదు – పెళ్లైన జాడలేదు
కళ్ళు రెండూ సేపలల్లే – తుళ్ళితుళ్ళి పడుతున్నాయ్
సేపలాగే జారుకుంటావ్ – సిక్కమేస్తే సిక్కనంటావ్
సెప్పిపోవే కన్నెపిల్ల – ఎక్కడుంటావ్–నువ్వెప్పుడుంటావ్

చరణం : రేతిరంతా కల్లోకొచ్చి రెచ్చగొట్టి పోతుంటావ్
రోజురోజు నీకై నేను రోడ్డువెంట పడుతుంటాను
ఎంతకాలం ఎతుకులాట – ఎందుకే యీ గంతలాట
సెప్పిపోవే మరదలుపిల్లా–ఎప్పుడొస్తావ్ మళ్లెప్పుడొస్తావ్
ఎప్పుడంటావ్ – పెళ్లెప్పుడంటావ్

రచన : పాట 3 పాడినవారు :

శ్రీశ్రీ బాలసుబ్రహ్మణ్యం, సుశీల

పల్లవి : నీకూ నీవారులేరు – నాకూ నావారు లేరు
ఆసరాగా నాకు దొరికావు – నా ఆశలన్నీ నిజం చేసావు

చరణం : దారిలోన గడ్డిపువ్వు – నలిగిపోయేవేళ నువ్వు
మల్లెపువ్వుగ మార్చివేశావు – నీ మనసులోనే దాచివేశావు
॥నీకూ॥

చరణం రివాకే రెక్కలొచ్చి – నక్షత్ర యాత్ర చేస్తే
పక్షులే మనపాట వింటాయి–చెలి
మబ్బులే తోరణాలు కడతాయి ॥నీకూ॥

చరణం : కష్టమేలేని ఇంటిలోన – గడపలేని పడక గదిలో
చందమామ తొంగిచూస్తాడు – తన
అందమంతా వలకబోస్తాడు ॥నీకూ॥

రచన : పాట 4 పాడినవారు :

ఆచార్య ఆత్రేయ యస్. జానకి

సాకీ : లేనిదాన్ని నేను - నాదనేది లేనిదాన్ని నేను
లేదనేది లేనిదాన్ని నేను - "లేనిదాన్ని"

చరణం : సందెవేళ అందగాడు - సరసమాడ వచ్చినాడు
చెక్కిలంతా చిదిమి చిదిమి - అక్కునా నన్నదిమి అదిమి

సాకీ : అప్పు డడిగాడు-ఇంతీ-ఎంత వయసెంతని?
లేనిదాన్ని వయసనేదే లేనిదాన్ని

చరణం : ఆకువక్క - పంటనొక్కి - అందుకొమ్మని వెంటచేరి
మట్టుచెయ్యివేసి నన్ను - పట్టబోయి దొరకకుంటే

సాకీ : అప్పుడడిగాడు-అతివా-ఎక్కడ నడుమెక్కడనీ
లేనిదాన్ని నడుమనేదే లేనిదాన్ని

రచన : పాట 5 పాడినవారు :

ఆచార్య ఆత్రేయ రాజబాబు, రమాప్రభ

అప్పా : భళి భళి
భళానోయి భాయి తమ్ముడా-సై
మేల్ భళానోయి దాదానా

లక్ష్మి : జిత్తులమారి నక్కరా
దాని యెత్తులు తెలిసిపోయెరా-సై
కొత్తగా రంగు మార్చెరా-సై
కోతలు ఎన్నో కోసెరా-సై
తదికిట తకిట తా-

అప్పా : ఆగాగు! నక్కలంటున్నావు-రంగులంటున్నావు
మార్చటమంటున్నావు-అది ఏంటమ్మా ?

మాణి : అదేరా పెద్దోళ్ళు మార్చటంలా అట్టాగే

అప్పా : పెద్దోళ్ళు- ఎవరమ్మా వాళ్ళు- ఓ ఓ మన నాయకులా

లక్ష్మి : ఔ-

అప్పా : అవును ఎట్లా మార్చిందమ్మా ?
లక్ష్మి ; అదే వినరా పేదోడ వినరా బక్కోడ
విజయము మనదేరా తందానతాన
చెబుతా వినరా నక్కయ్యగారి చిదంబరం గుట్టు తందానతాన
తదికిట ఝుం తది తా
లక్ష్మి : పట్టపగలు దోపిడీకి తన గుట్టు తెలిస్తే కష్టమని
అప్పా : అహా
లక్ష్మి : పట్టుపడకుండ రంగేదయినా పైకి పూయాలనుకుంది
అద్దకాల కొట్టుకువెళ్ళి అటుఇటు చూసింది ॥తందాన॥
కొత్తగవుంది నీలిరంగని గబుక్కున మునిగింది ॥తందాన॥
తడికిట ఝుం తడి తా
లేచి చూచుకొని బలెబలె యిక ఎదురులేదు నాకు ॥తందాన॥
రంగుమారినది ఐదేళ్ళయినా రాజ్యమేలవచ్చు ॥తందాన॥
తా— తకిట తక తకిట తడికిట తా
అనుకుని నడచిందయ్యా అడవికి నక్కయ్యా
అప్పా : ఉండుండుండు. అయిదు వేళ్లా—అయిదు ఏళ్లా ?
మాణి : చెప్పేది అయిదు వేళ్ళ సిద్ధాంతం
దాన్ని తప్పించుకు తిరిగేది అయిదేళ్ళ కాలం
అప్పా : అదిసరే యింతకీ ఆ నక్క అడవికెందుకెళ్ళింది ?
అక్కడేముంటుందని దానిబొంద
లక్ష్మి : అడవంటే ఏమనుకున్నావు ?
అక్కడేగా మనలాంటి నోరు వాయిలేని మూగజీవాలుండేది
అప్పా : అలాగా అయితే సప్పున నే నక్కడికి వెళ్ళిపోతాను
లక్ష్మి : అయ్యో—అన్నల్లారా తమ్ముల్లారా ఆకలి తీరని కడుపుల్లారా ॥తందాన॥
అన్నెం పున్నెం ఎరుగక మీరు అగచాట్లు పడుతున్నారా ॥తందాన॥
నడిపే నాయకుడెవడూ లేక తడబడుతున్నారా ॥తందాన॥

అయ్యో— తడికిట ఝుం తడి తా
ఆయ్ దేవుడు నన్ను పంపాడు
మీ సేవలు చేయమన్నాడు
తా తకిట తక తడికిట తడికిట తా

అప్పా : ఆఁ— ఆ తరవాత

లక్ష్మి : ఆ తరువాత
అరరరరదె చెట్లులుకొట్టి పుట్టలుకొట్టి ఇళ్ళే కట్టాదా ॥భళాభళి॥
దిగంబరంగా ఉన్న మీకు నే బట్టలు కుట్టిస్తా ॥భళాభళి॥
ఆకులలములు మేసే మీకు అన్నం తినిపిస్తా ॥భళాభళి॥
అందలం ఎక్కిస్తా—అరచేతిలో వైకుంఠం చూపిస్తా

అప్పా : అయ్యో— పిస్తా పిస్తా అంటున్నావేమిటి ?
మా కోస్తావరకు రాదుకదా యీ పిస్తా

లక్ష్మి : అవి అడవిలో వున్న మూగజీవాలన్నింటిని నమ్మించింది
కాని ఒక నక్కకు మాత్రం అనుమానం వేసింది

అప్పా : అంతేకదా నక్కజిత్తులు నక్కకే తెలుస్తాయి
తెలిసెంచేసింది టక్కులాంటి ఆ నక్క

లక్ష్మి : అరిసిందయ్యా ఆ నక్క—
ఆ అరుపును విన్నది ఆ నక్క—
అలాగే తానూ అరిసింది
అసలు బుద్ధి తెలిసింది

అప్పా : నక్కలాగా అరిసి వెంటనే ఆ మూగజీవాలన్నీ
ఏం చేశాయమ్మా

లక్ష్మి : మోసం మోసం మోసం అంటూ ముందుకువచ్చాయి ॥భళాభళి॥
వేషం వేషం వేషం అంటూ విరుచుకుపడ్డాయి ॥భళాభళి॥
చిత్తుచిత్తుగా తన్నాయి చితగొట్టి మరి తరిమాయి

అప్పా
మాణి } భళానోయి భాయి తమ్ముడా సై మేల్ భళానోయి దాదానా

అవును కథ బాగానే వుంది. కానీ
ఇంతకీ నువ్వు చెప్పొచ్చే దేమిటి ?

లక్ష్మి : నక్కలాంటి మనుషులున్నారు
రంగుపూసుకొస్తారు
నమ్మకంటి-నమ్మితే గొంతు కోస్తారు

అప్పా : అమ్మో- అందుకని అందరు బోర్డులు మార్చండి
కుక్కలున్నాయి జాగ్రత్తకాదు - నక్కలున్నాయి జాగ్రత్త
నక్కలున్నాయి జాగ్రత్త - నక్కలున్నాయి జాగ్రత్త-

రచన : పాట **6** పాడినవారు :
ఆచార్య ఆత్రేయ యల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : రా- రా-
రాత్రివేళ మంచిది
నెత్తురుడికే జామిది
నీలో మనసు చూసే చిన్నది
నీకై వగలు సెగలౌతున్నది

చరణం : మల్లెలాంటి మనసు నీది
కన్నులెందుకో ఎర్రబడినవి
కైపనాలా-అది కచ్చనాలా-మత్తనాలా-మంటనాలా
కైపనాలా- అది, రెచ్చిపోయిన కచ్చనాలా
మత్తనాలా- వలపురేపిన మంటనాలా ॥రాత్రివేళ॥

చరణం : వగలు తీరని పడుచు కోరిక
పడగ ఎత్తి ఆడుతున్నది
రేపురాదు నీ పౌరుషాన్ని ఆపరాదు
తీర్చుకోరా నీ వేడినిప్పుడే ఆర్చుకోరా ॥రాత్రివేళ॥

రచన : పాట 7 పాడినవారు :
కొసరాజు బాలసుబ్రహ్మణ్యం

ఆ బేటా - ఆ సత్యం
అరె మేరె బచ్చా - జా జారె బడా లుచ్చా
నీకు నాకు లడాయి - హాపరా నీ బడాయి
మామూల్ గూరాగాడని హనుకున్నావా
మెత్తమెత్తగా హుంటే నెత్తికెక్కావా- బేటా
బస్తీమే సవ్వాల్ నా సంగతెరగరా
సంషేర్ నీ గుండెల్లో నిదరపోతారా ॥ఆరె మేరె బచ్చా॥
తోక తొక్కిన కోడెత్రాసు హుంచేస్తాది
కస్సుమని పడగవిప్పి కాటేస్తాది
దెబ్బతిన్న మొనగాడు హుంచేస్తాడు
జబ్బచరిచి గుండెల్లో కుమ్మి పోతాడు ॥ఆరె మేరె బచ్చా॥
చావుమూడి నాతో పగ తెచ్చుకున్నావు
తలకిందే కొరివి తెచ్చిపెట్టుకున్నావు
దెబ్బకు దెబ్బతీస్తా చూచుకోరా
నీ యబ్బతోటి చెప్పుకో కాచుకోరా ॥ఆరె మేరె బచ్చా॥

రచన : పాట 8 పాడినవారు :
శ్రీ శ్రీ బాలసుబ్రహ్మణ్యం, సుశీల

ఆమె : కళ్లులేని అంధురాలు కళ్లుమూసి వెళ్ళింది
కళ్లున్న అంధులారా తెరవండి కళ్ళంది
అతడు : కళ్లువున్న అంధులార ఐకమత్య హీనులార
ఇప్పుడైన కలిసిరండి నిజంకొరకు నిలబడండి
పల్లవి : అంతా ఒకటై పోరాడాలి అన్యాయాలనే హతమార్చాలి
ఆమె : గుడిసె కాలినపుడైనా కడుపుమండినపుడైనా
పొరుగువాణ్ణి పురుగులాగ చూశారు
మనకెందుకు అని కన్నులు మూశారు

అతడు : ఎందుకిలా ఉన్నామో ఎవరిందుకు కారణమో
ఇప్పుడైనా తెలిసిందా ॥అంతా॥
మనచేత కూలీలు మనచేత చోరీలు
అవలీలగా చేయిస్తారు తమ కక్షలు సాధిస్తారు
చేసిన పాపానికీ చెయ్యని నేరానికీ
శిక్షలు వేయిస్తారు

ఆమె : వాళ్ళంతా నిర్దోషులు మనమంతా ముద్దాయిలం
సత్యానికి సంకెళ్ళా జీవితమే చెరసాలా
ఎన్నాళ్ళీ అజ్ఞానం ॥అందరు॥

అతడు : పేదలందరిది ఒకటే కులమని

ఆమె : పేదజనం కలిసుంటే బలమని

ఇద్దరు : జగమంతా చాటించాలి మనధాటిని చూపించాలి ॥అందరు॥

రచన : కొసరాజు

పాట 9

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

భగవానుడనని, యెంచక
నగుబాటొనరించి నీవు, నా విగ్రహముల్
తెగనమ్మి, ధనము గూర్చెదె
తగునే, నీ కిటీపనులు, దైవద్రోహీ!
చిక్కితివి నేటితో, ఇం
కెక్కడి కేగెదవురోరి, ఎముకలు ఇరుగన్
ముక్కలుముక్కలు సేయక
తక్కిన, నేనా యశోద తనయుండ నోరో!

—: తారాగణం :—

కృష్ణ, వాణిశ్రీ, రాజబాబు, రమాప్రభ, శుభ, సత్యనారాయణ, చంద్రమోహన్, రమణారెడ్డి

—: సాంకేతిక వర్గం :—

కెమెరా	....	శ్రీకాంత్
సంభాషణలు	....	గొల్లపూడి
పాటలు	....	ఆత్రేయ, శ్రీశ్రీ, కొసరాజు
నృత్యం	....	శీను, చిన్ని-సంపత్
కళ	....	మోహన్
స్టిల్సు	....	సత్యం (జైహింద్)
పబ్లిసిటీ	....	విజయ పబ్లిసిటీస్
స్టుడియో	....	వాహిని, సత్య
ప్రాసెసింగ్	....	విజయా

సంగీతం: **చక్రవర్తి**

నిర్మాతలు: **పి. రామకృష్ణారావు, ఆర్. ఏకాంబరం**

కథ, స్క్రీన్‌ప్లే: దర్శకత్వం: **కె. యస్. ప్రకాశరావు**

రిలీజ్

ఆంధ్ర: విజయ కంబైన్స్: నైజాం: శ్రీ సేషనల్ ఆర్ట్స్

సీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్